నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

జోగులాంబ గద్వాల

సోమవారం 27 నవంబర్ 2023
MONDAY, NOVEMBER 27, 2023

JOGULAMBA GADWALA

పేజీలు : 12
PAGES

- రైతుబంధుపై రేవంత్‌రెడ్డి ప్రేలాపనలు
- యజమానికిస్తే కౌలు రైతుకు రాదంటూ ప్రకటన
- ఎన్నికల ముందుగానే మాటమార్పు
- రైతులు, ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత
- కాంగ్రెస్ హామీలు బూటకమంటూ కన్నెర్ర
- హస్తం పార్టీకి బుద్ధి చెబుతామని హెచ్చరిక

ఎన్నికల్లో గట్టెక్కేందుకే కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలు చేస్తున్నదని వెల్లడైంది. వ్యవసాయమే తెలియని టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి చేస్తున్న హామీలు బూటకమని తేలింది. ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో రైతుబంధుపై ఆయన చేసిన వ్యాఖ్యలు విమర్శలకు దారి తీశాయి. అర్హులందరికీ రైతుబంధు అంటూ ఎన్నికలకు ముందు స్పష్టం చేయగా.. తీరా పోలింగ్ దగ్గర పడుతుండగా కౌలు రైతులు, భూ యజమానుల్లో ఒక్కరికే పెట్టుబడి సాయం ఇస్తామని ప్రకటించడం తీవ్ర దుమారాన్ని రేపుతున్నాయి. దీంతో రైతుల నుంచి ఆగ్రహం పెల్లుబికింది. ఇబ్బందుల పాలు చేయాలని చూస్తే సహించేది లేదని కన్నెర్ర చేస్తున్నారు. ఓట్ల కోసం కాంగ్రెస్ జిమ్మిక్కులు, అమలు కాని, మోసపూరిత వాగ్దానాలపై ప్రజల్లో చర్చ మొదలైంది. ఇప్పటికే 3 గంటల కరెంట్ చాలని, 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలని మాట్లాడి విమర్శల పాలు అయిన విషయం తెలిసిందే. భూమి పుత్రులతోపాటు ప్రజలు, రైతు సంఘాలు, రాజకీయ పార్టీల నేతలు సైతం తప్పుబడుతున్నారు. హస్తం పార్టీకి ఓటుతో బుద్ధి చెప్పేందుకు రైతులు సిద్ధంకానున్నారు.

*- నాగర్‌కర్నూల్, నవంబర్ 26 (నమస్తే తెలంగాణ)*



8

# కౌలు రైతుపై రేవంత్ విషం



5, 6

ధరణిపై కాంగ్రెస్ అక్కసు వెల్లగక్కింది. ఈ పోర్టల్‌ను తొలగించి భూమాత తీసుకొస్తామని చెబుతుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మళ్లా పటేల్, పట్వారీల వ్యవస్థ వస్తే భూములు ఆగమైతాయని ఆవేదన వ్యక్తం చేశారు. భూ పంచాయితీలు మొదలవుతాయని, దళారులు, లంచావతారులు పుట్టుకొస్తారంటున్నారు. అసలు హస్తం పార్టీ నేతలకు ఎవుసం తెలుసా అని నిలదీస్తున్నారు. రైతులను మోసం చేయాలని చూస్తే అసెంబ్లీ ఎన్నికల్లో బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణినే బాగుందని, నిమిషాల్లో రిజిస్ట్రేషన్ పూర్తవుతుందని సంతోషంగా చెబుతున్నారు.

*- నెట్‌వర్క్ మహబూబ్‌నగర్, నవంబర్ 26 (నమస్తే తెలంగాణ)*

# భూములు ఆగమైతయ్

- ధరణిపై కాంగ్రెస్ నేతల కడుపుమంట
- పట్వారీల వ్యవస్థ తెస్తామంటూ ప్రచారం
- మళ్లా భూ పంచాయితీలే అంటూ రైతుల నిట్టూర్పు
- హస్తం పార్టీ నేతలకు ఎవుసం తెలుసా అంటూ కర్షకుల్లో పెల్లుబికిన ఆగ్రహం





# మూడుగంటలిస్తే మునుగుడే..

వివరాలు 5,7లో..

- రైతు బాగుపడుతుంటే కాంగ్రెస్‌కు కండ్లమంట
- రేవంత్ నోట మూడు గంటల కరెంట్ మాట
- 10 హెచ్‌పీ మోటర్లు సరిపోతాయని అబద్ధాలు
- వ్యవసాయాన్ని భ్రష్టు పట్టించేలా హస్తం యత్నం
- ఓటుతో బుద్ధి చెబుతామంటున్న కర్షకులు

తెలంగాణ ప్రభుత్వ హయాంలో రైతులు బాగుపడుతుంటే కాంగ్రెస్‌కు కండ్లు మండుతున్నాయి. మూడు గంటల కరెంట్ పేరుతో మళ్లీ ఆగం చేయాలని చూస్తుంది. వ్యవసాయానికి 24 గంటల కరెంట్ అవసరం లేదని, 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకుంటే మూడు గంటల్లో నీరు పారించవచ్చని రేవంత్‌రెడ్డి ఉచిత సలహా ఇవ్వడంపై ఆగ్రహం వ్యక్తమవుతున్నది. వ్యవసాయాన్ని భ్రష్టు పట్టించేందుకు హస్తం పార్టీ నేతలు కంకణం కట్టుకున్నారని విమర్శలు గుప్పిస్తున్నారు. ఇలాంటి వారికి ఓటుతో సరైన గుణపాఠం చెబుతామని హెచ్చరిస్తున్నారు.

*- నెట్‌వర్క్ మహబూబ్‌నగర్, నవంబర్ 26 (నమస్తే తెలంగాణ)*

# కట్టుకథలు నమ్మొద్దు

- బీఆర్‌ఎస్ అధికారంలోకి వస్తే రెట్టింపు పథకాలు
- ప్రజలు ఆలోచించు ఓటు వేయాలి
- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

12



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండ్ల

# బీఆర్‌ఎస్ గెలుపు.. అభివృద్ధికి మలుపు



విజయుడికి హారతి ఇస్తున్న మహిళ

- అలంపూర్ గులాబీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడు
- గ్రామాల్లో హారతిచ్చి స్వాగతం పలికిన మహిళలు

12